

ఆరేళ్ళ రవి బడికి వెళ్ళాడు. సాయంత్రానికిగానీ రాడు మూడేళ్ళ అనూరాధ నిద్రపోతోంది. వాకిలిముందు నిల్చున్న రావుని చూసి స్తంభించి పోయిందిరేఖ. ఆమె అతని చూపులు తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తోంది. అయినా అతని దృష్టి ఆమె చూపుల్ని మరల్చనీయడం లేదు.

'వెళ్ళిపో ప్లీజ్ వెళ్ళిపో', ఆమె రెండు చేతులూ ఎత్తి ప్రార్థిస్తున్నట్లు అంది. రావు అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చాడు. అతను మరీ దగ్గరకు రాగానే చివ్వునలేచి వెళ్ళిపోవాలని ప్రయత్నం చేసింది. ఆమె ప్రయత్నం వృథాఅయిపోయింది. నేలమీద పాప పడుకున్న మంచానికి పక్కగానే అతనూ ఆమె దగర కూర్చున్నాడు. ఆమె మెడ చుట్టూ చేతులువేసి గాఢంగా కౌగలించుకున్నాడు.

ఆమె పెదవుల్ని తన పెదవులతో మూసేశాడు. రేఖ వారించలేదు. అతని మెడచుట్టూ చేయివేసింది. అతని కౌగిలి కరిగిపోకూడదన్నట్లు వీపుమీద చేయి వేసి బలంగా తనవైపు లాక్కుంది.



# రేఖ ఎవరికి?

— గంటి వెంకటరమణి

మరుక్షణం ఒక్కతోపు తోసేసింది. పరధ్యానంగా వున్న రావు మూడు అడుగుల దూరంవెనక్కి వాలి పడ్డాడు.

ఆమె ఆయాసంతో రొప్పుతోంది. వొళ్ళంతా ముచ్చెమటలు పోశాయి. క్షణంలో ఆమె శరీరం ఎరుపు రంగుకి మారిపోయినట్లయింది. 'వెళ్ళిపో రావ్ వెళ్ళిపో, నీకు తెలీదు ఆయన సంగతి. ఆయన తలుచుకుంటే నిన్ను కాల్చివదేస్తారు.

రావు లేచి నిలుచున్నాడు. అతనికి అవమానం అనిపించడంలేదు. అంతకంటే ఆమె ముందు ఈ విధంగా నిలుచోవడం అసహ్యం అనిపించడం లేదు. రెండు అడుగులు ముందుకు వేశాడు. ఆమె చేతుల్ని అందుకుని తన మొహానికి రాసుకున్నాడు. రేఖ విదిలించి కొట్టింది.

'నన్ను క్షమించు రేఖా నీతో నేను ఎన్నోమాట్లాడాలని వచ్చాను. ఎప్పటికప్పుడునన్నుత్రోసేస్తున్నావు. నామాట విను. నువ్వు నాకు కావాలి'

రేఖ కళ్ళువైకెత్తింది. ఆమె కళ్ళల్లో నీళ్ళు వుబికి వుబికి పైకి వస్తున్నాయి. ఆమె అక్కడే కూర్చుని వెక్కివెక్కి ఏడుస్తూంటే అతను ఆమె భుజంమీద చేయివేసి అనునయంగా వోదార్చసాగాడు.

'ఆయన....చాలా మంచివారు. నా జీవితంలోకిరాకు ప్లీజ్'

రావు నెమ్మదిగా అన్నాడు 'రాకుండా ఉండాలనే చాలా ప్రయత్నం చేశాను. కానీ శారీరక సంబంధం ఒక్కనాటితో పోయేదికాదు. నన్ను తరిమి నీ దగ్గరికి తీసుకు వచ్చింది'.

'మెగాడ్' రేఖ గుండెలమీద చేయి వేసుకుంది, హాలోగడియారం ఐదు గంటలు కొట్టింది. ఆమెలేచి నిలుచుని అతన్ని కుదిపిలేపింది. 'ఆయన వచ్చే టైము అయింది, నువ్వు వెళ్లిపో రావ్'

అతనూ లేచి నిలుచున్నాడు. రెండు క్షణాలు అక్కడేవుండి గబగబా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు. రేఖ శిలాప్రతిమలా చాలాసేపు నిలుచుండి పోయింది.

* * *

ఆడపిల్ల తల్లిదండ్రుల చాటునో, అన్నాతమ్ముళ్ళ చాటునో బ్రతకడంలో వున్న భద్రత మరింకెందులోనూ లేదు. ఆమె జీవితంలో ఎన్నోసంఘటనలు ఆమెని మగధీరుడిని చేశాయి. ఆమె పదహారేళ్ళు వచ్చినా పన్నెండేళ్ళ మగపిల్లలతో గోలీలు ఆడడం మానలేదు. పతంగులు ఎగురవేయడం గిల్లీ,ఆడడం ఒక్కోసారి చీకటి పడినా దేవుడి గుడి ముందు చెడుగుడు ఆడుతూ టైమెంత అయిందో కూడా మరిచి పోయేది.

రావ్ ఆమెకన్నా మూడేళ్ళు పెద్దవాడు. ఆ రోజుల్లోనే ఆమెకి ప్రాణస్నేహితుడిగా పరిచయం అయాడు.

'చీకటి పడింది. యింటికి పోదాం రావ్,' అప్పటికి గానీ చీకటి గురించి భయం తెలియలేదు రేఖకి. రావ్ ఆమె చేతిని అందుకుని తన యింటికి తీసుకు వెళ్ళాడు. సన్నగా ప్రారంభం అయిన చినుకులు ఉధృతంగామారి వురుముల తోటీ మెరుపులతోటీ బీభత్సంగాతయారు చేసింది ప్రకృతిని.

రేఖ వురుము విన్నప్పుడల్లా వొణికిపోసాగింది. ఎక్కడో పిడుగుపడింది, కాలం ఖర్మం....కలిసిరాలేదంటేఆమెకు అర్థం అయ్యే వయసు కాదది.

కళ్ళు చీల్చివేసున్నట్లు మెరుపులు మెరుస్తున్నాయి. వోణీ పూర్తిగా తడిసిపోయింది. రావు పినతండ్రి యింట్లో చదువుకుంటున్నాడు. అతని తండ్రి రాయగడ్‌లో ఓవర్సీర్‌గా పనిచేస్తున్నాడు. కొడుకుని ఆంధ్రాలో వున్న తమ్ముడి ఇంట్లో వుంచేందుకు ఈ సంవ

త్వరమే ఏర్పాటు చేశాడు.

'ఇలా రా రేఖా.'

రేఖ తలెత్తిచూసింది. లైటు కాంతి గదిలో పడింది. అతను ఆ వెలుగులో గమ్మత్తుగా వున్నాడు. అరడుగుల రావు విగ్రహం వర్షానికి తడవడం వల్లక్రాపు లోంచి నీళ్ళుకారుతూ మరీ మరీ చూడాలనిపిస్తున్నాడు. రెండుచేతులూ చాపి కన్నుగీటాడు రావు. అంతలోనే తలుపులు మూసివేశాడు. రేఖ నోరు మూతపడిపోయింది. ఆమె శరీరం గగుర్పాటుతో పులకించి పోసాగింది. అతని చూపులు కొత్తగా వున్నాయి. ఆమె అచేతనంగా మారిపోయింది. అతను చెప్పినట్లుచేస్తూ తెలివి తెచ్చుకునే సరికి ఆమెకి చేయి జారిపోయిన సంగతే తెలియదు.

వర్షం వెలిసింది. ఆకాశంలో నక్షత్రాలు వెలిశాయి. గదిలోంచి బయటికి చూసిన రేఖ తృళ్లిపడింది. ఆమెకళ్ళెత్తి రావు వైపు చూడనేలేదు. ఆమెకి అవమానంతో మనసు కృంగిపోతోంది. 'రేఖా' రావ్ పిలిచాడు.

రేఖ కళ్ళల్లో నీళ్ళున్నాయి.

'ఏడవకు,' రావు ఆమె భుజంమీద చేయివేశాడు.

రేఖ గొంతు పెగిలించుకుని అంది. 'క్రింద మీ పిన్నివుంటుంది, మీబాబాయి వుంటారు. నా కెంతఅవమానం? నేనిలా నీ గదిలోంచి వెళ్ళగలనా?'

'ఓహో', రావు నెమ్మదిగా అన్నాడు: నేనూ వస్తాను పద,

నువ్వు వస్తేనాకు అంటిన మైల పోతుందంటావా?'

వెంటనే ఏమీ మాట్లాడలేదు రావు. రెండు క్షణాలు నిశ్శబ్దంగా గడిచాయి. రేఖ కళ్ళు నీళ్ళతో తడిసి కంటినుండి ధారగా ప్రవహిస్తున్నాయి. అతనుదెబ్బ తిన్నట్టు చూశాడు.

'ఇప్పుడు నన్నేం చేయమంటావ్?'

'నాకేం తెలుసు?'

'నీ కెలా చేస్తే తృప్తిగావుంటుందో చెప్పు రేఖా'

రేఖ మాట్లాడలేదు. నిశ్చలంగా పారే సెలయేరులో బలంగారాయి విసిరినట్లయింది. రేఖ మనసుఅల్లకల్లోలంగా వుంది. 'పదపోదాం,హడావుడిచేస్తూంటే' రేఖ మెట్లుదిగి క్రిందికి వచ్చేసింది.

'రేఖా' రావు పిన్నిపిలుపువిని వెను తిరిగింది.

'ఎంత సేపైందమ్మా వచ్చి?'

'పది నిమిషాలు అయిపోయింది.'

'అంత వర్షంలోయిక్కడేవున్నావా?'

'ఆఁ' రేఖ మాట్లాడకుండా గదిలోంచి బయటికి వచ్చేసింది. రావుఆమె వెనుకే వచ్చాడు, ఇంటి వరకూ దింపి 'ఇకలోపలికి వెళ్ళు' అన్నాడు.

'నువ్వు రావా?'

'ఇప్పుడు కాదు'


సంక్రాంతి శుభాకాంక్షలతో

శ్రీకాకుళం, విశాఖ, తూర్పు — పశ్చిమగోదావరి జిల్లాలు
గుంటూరు, నెల్లూరు, వరంగల్, ఖమ్మం జిల్లాలకు
ప్రధాన డీలర్లు.

"హిందుస్థాన్" 50 H.P. ట్రాక్టర్లు
"పిట్టి" 4000-37 H.P. ట్రాక్టర్లు



వరములకు

M/s నవోదయ ఎంటర్ ప్రయిజస్
ట్రేజర్ పేట, కాకినాడ [ఫోన్ 4335]
బ్రాంచి:- సాంబశివపేట—గుంటూరు. [ఫోన్ 22487]

'నువ్వా రా రావ్.  ఈ విషయం మా అమ్మకి చెప్పద్దా.' రేఖ అమాయకంగా అడిగింది.

రావ్ తెల్లబోయాడు. వీధిలైటుకాంతి అతని మీద పడి స్పష్టంగా అతని మొహంలో కనిపించే భావాలు కనిపించేట్లు చేస్తున్నాయి. రేఖ అతని చేయి అందుకుంది. అతనునెమ్మదిగావిదిలించుకున్నాడు. ఆమె లోపలికి అడుగు పెట్టగానే అతను వెళ్ళిపోయాడు.

"ఈ సారి బయటికి వెళ్ళావంటే కాళ్ళువిరగ్గొడతాను. బుద్ధిలేకపోతే సరి, నక్షత్రంలా ఒకే తిరుగుడు" తల్లిమహంకాళిలా విరుచుకు పడింది. రేఖ మరొక సమయంలో అయితే తల్లి కంఠే స్వరం పెద్దది చేసి ఎగిరి పడేది. కానీయిప్పుడు ఏమనే దుకూ నోరు పెగల్లేదు.

"ఇంత సేపూ ఎక్కడున్నావ్"

"రావ్ యింట్లో"


"ఛీఛీ" ఆవిడ వణుగుతూనే వుంది.

"ఎందుకే నోరు పారేసుకుంటావు? ఆడపిల్ల అంటే స్వేచ్ఛలేకుండా మూల పడి వుండమనా నీ అర్థం," తండ్రిఖస్సుమనగానే తల్లినోరెత్తలేదు.

రేఖ మంచంమీద పడుకుండిపోయింది. భోజనానికి తల్లిపిలిచినా ఆ పిల్ల వెళ్ళలేదు. రావు చేతిలో తను గడిపిన క్షణాలు తిరిగి చేతికి అందితే ఆ యింటి ఛాయలకైనా వెళ్ళివుండకపోదును అనుకుంది. చాలాసార్లు అన్నదమ్ములందరూ ఆ పిల్లను చూసి "ఏమైందే రేఖా" అనిఅడుగుతున్నారు. వాళ్ళకి జవాబు యిచ్చే స్థితిలోలేదు రేఖ.

నాలుగు రోజులు గడిచాయి. స్కూలుకి వెళ్ళడం యింటికి రావడం తప్ప వేరే పనిమీద ధ్యాసలేదు రేఖకి. జీవితంలో చిత్తుగా వోడిపోయినట్లు ఎవరో చెప్పనవసరం లేకుండానేగ్రహించింది.

రెండుసార్లు స్నేహితులు వచ్చినా




వుండి లేదని పించింది. ఇంట్లో అందరికీ ఆశ్చర్యంగావుంది. రేఖ యింట్లోనే వుండడం తల్లి చాలా సంతోషించింది.

"నీకు తెలీదేఅక్కా! రెండుమూడేళ్ళు పెద్దయినా పదేళ్ళు పెద్దఅయినా పెద్ద అంటే పెద్దే కదా. అటువంటప్పుడు ఆ పిల్లడు ఇంజనీరింగ్ పాసై బుద్ధిగా నాలుగు అంకెల మీద సంపాదిస్తూంటే పిల్ల కి ఇవ్వడానికేం?", అసాయంత్రం చుట్టపు చూపుగా వచ్చిన మేనమామ రాత్రి వంటచేసుకుంటున్న తల్లి పక్కనే చేర అంటున్నాడు.

రేఖకి వున్నట్టుండి ప్రాణాలు ఎగిరిపోయినట్లయింది. సిగ్గుతో శరీరం కుంచుకు పోసాగింది. తను పెళ్ళిచేసుకోకూడదు. "మరొకర్ని మోసం చేయడం అన్యాయం...." యిలా చాలాసార్లు అనుకుంది. కానీ గదిలోంచి బయటికి వచ్చేందుకు కాళ్ళు ఆడడంలేదు. నోరు పెగిలి మాటరాలేదు. నిస్సత్తువగా మంచానికి ఆనుకుని వుండి పోయింది.

"ఆయన వూరుకోరు తమ్ముడూ. రేఖకి ఈడూ జోడూ చూసి చేయాలంటారు. ఆయనకి అది పంచప్రాణాలకన్నాఎక్కువే"

"నేనేం ఆ పిల్లగొంతుకోయమంటున్నానా ఏమీ. భార్యపోయి రెండు నెలలైంది. చిన్నపిల్లవాడు వున్నాడు. వాడికోసం అతను పెళ్ళి చేసుకోనంటూంటే మన రేఖ గురించి చెప్పాను. అతను మెత్తబడ్డాడు

ఆవిడి చేస్తున్న పని ఆపేసి 'అంటే పిల్లవాడు కూడా వున్నాడన్నమాట. నాయనా నీ కెందుకుగానీ, నీదారిన నువ్వు బుద్ధిగా వెళ్ళిపో ఆయన యీ సంగతి విన్నారంటే యుద్ధంచేసిప్రాణంతీస్తారు. పిల్లకి పెళ్ళికాకపోతే అలాగే వుండిపోతుంది. ఈ మాట మాత్రం నువ్వు మరెవరితోనూ అనకు,"అంది.

అతను నిట్టూర్చి "నీ యిష్టం," అని ఊరుకున్నాడు.

రేఖ ఆ రాత్రి నిద్రపోలేదు. "దేనికైనా తుదిమెట్టు పెళ్ళి అయితే ఆపెళ్ళి రావునే చేసు కోమంటే సరిపోతుంది," అనుకుంది.

మేనమామ వూరువెళ్ళలేదు. అతను ఊరు చూడడానికి వచ్చాడు. పనిలోపని ఈ విషయం తేల్చుకోవాలని కూడా అనుకున్నాడు. తండ్రితో మాట్లాడేందుకు సమయం కోసం చూస్తున్నాడు.

రేఖ పదిహేను రోజులు గడిచాక రావు యింటికి వెళ్ళింది. రావు పినతల్లి రేఖని చూచి చిన్నగా నవ్వి "ఈ మధ్య కంటికేకనిపించడంమానేశావు. బొత్తిగా నల్లపూసవై పోయావేమిటోయ్. అసలు యీ ఊళ్ళో వున్నావో లేవో అనుకున్నాను....," అంది.

"రావు లేడాపిన్నీ," రేఖ అడిగింది.

"పైన వున్నాడు,"

రెండు క్షణాలు తటపటాయించి రేఖ అతని గదిలోకి వెళ్ళింది.

"నువ్వా! బాగున్నావా:" అతను అడిగాడు.

"ఆఁ నేనే. బాగానే వున్నాను", రేఖ పొడిగా సమాధానం ఇచ్చింది.

కాస్సేపు యిద్దరి మధ్యా మాటల్లేవు. చివరికి రేఖ తను వచ్చినపని చెప్పి "యిప్పుడు చెప్పు రావ్," అంది.

రావు నిర్ఘాంత పోయాడు. "నాకు పదిహేడేళ్ళు. నాకు పెళ్ళా...."

రేఖ తలెత్తి అతనివైపు చూసింది.

"నీ రహస్యం బయటికి రానివ్వను. నువ్వు అతన్ని పెళ్ళిచేసుకో. నేను స్వతంత్రంగా ఆలోచించలేదు. యిప్పుడు మేజర్‌ని."

రేఖ అవమానంతో గదిలోంచి బయటికి వచ్చేసింది.

తండ్రి గొంతు చించుకుని మేనమామతో పోట్లాడుతున్నాడు. "నా పిల్లకి ఆధారం లేదని నీ కాళ్ళమీద పడేయలేదు నేను. నాకున్నదంతా అమ్మి దాని పెళ్ళి చేస్తాను"

"నీ యిష్టం....." తువ్వాలు దులిపి భుజంమీద వేసుకున్నాడు.

"అమ్మా.... నేను అతన్ని పెళ్ళిచేసుకుంటానమ్మా" రేఖ తల్లిపక్కనే చేరి ఆమె మెడచుట్టూ చేతులువేసింది.

"ఏమండీవింటున్నారా.... రేఖఅతన్ని చేసుకుంటానంటోంది," అంది తల్లి. చేస్తున్నపని ఆపేసి పరుగులాంటి నడకతో భర్తకీ తమ్ముడికీ మధ్యకి వచ్చేసింది.

"రేఖా", నిర్ఘాంత పోయాడుఆయన. "నిన్ను మీ అమ్మ బలవంతం చేస్తోందామ్మా"

'లేదు'

'మరి యెందుకమ్మా,' అతనిగొంతు పొడిగా వుంది. అతను మాటలకోసం తడుముకుంటున్నాడు.

రేఖ సమాధానం యివ్వలేదు.తండ్రి ఓడి పోయి మేనమామని గెలిపించాడు.

శ్రీధర్‌తో రేఖ వివాహం జరిగిపోయింది. రేఖ అత్తవారింటికి వెళ్ళిపోయింది. ఆరేళ్ళ తరువాత మళ్ళీ యిప్పుడే రావుని చూస్తోంది.

* * *

"నిన్ను పెళ్ళి చేసుకోవాలని చాలాసార్లు అనుకున్నానురేఖా. నేను యింటర్ చదువుతున్నాను. ఆ వయసులో నాకు ధైర్యం ఎక్కడిదీ? నువ్వైనా తెగించి మాట్లాడలేదు. నావల్ల కాదంటే వెళ్ళిపోయావు", రావు మరి రెండు రోజుల తరువాత వచ్చినప్పుడుఅన్నాడు.

రేఖ కళ్ళల్లో నీళ్ళున్నాయి రావ్‌వైపు దీర్ఘంగా చూస్తూంది, పోయింది.


ఆఫీసు : 72060
ఫోన్స్ :
ఫ్యాక్టరీ: 74083

సంక్రాంతి శుభాకాంక్షలతో

## కాంతి ప్రింటింగు ఇంక్సు ప్రైవేట్ లిమిటెడ్.,

హెడ్ ఆఫీసు
యేడిద
[తూ॥గో॥జిల్లా]

బ్రాంచి
లబ్బీపేట
విజయవాడ-520010

'నాకు ప్రమాణాల మీద నమ్మకం లేదు. అయినా నేను చెప్పేది విను. నువ్వు పెళ్ళిచేసుకుని వెళ్ళిపోయాక ఎన్నోసార్లు నన్ను నేను తిట్టుకున్నాను. నీ జీవితం నాశనం చేశాక, నిన్ను పోగొట్టుకున్నాక నాకు కళ్ళు తెరుచుకు పడ్డాయి'

రేఖ రెండు చేతులు జోడించింది! జరిగిపోయినది. నేను మరచి పోయాను రావ్. నీకు నా మీద ప్రేమవున్నా నాకు అభిమానం వున్నా యిప్పుడు అప్రస్తుతం. నాకు యిద్దరు పిల్లలున్నారు. నేను యిప్పుడు ఈ సంసారాన్ని వదలి నీతో వచ్చేస్తానను కుంటున్నావా?

రావ్ మాట్లాడ లేదు.

"నీకేం బాగా చదువుకున్నావు. చాలా డబ్బుంది. నేను అనకూడదు గానీ అందం వుందీ గుణం వుందీ, ఏ ఆడపిల్ల అయినా తప్పకుండా చేసుకుం టుంది"

'ఒకసారి జీవితంలో తప్పుచేస్తే జీవితం అంతా ఆ తప్పుని నెత్తిన పెట్టుకుని తిరిగేందుకు నువ్వేమీ ఆడ పిల్లవు కావు.'

'నేను పెళ్ళిచేసుకుంటే నువ్వన్నట్లు అవేమీ అడ్డురావు. కానీ నేను నిన్ను తప్ప....

'ఛీ .... యింక మాట్లాడకు రావ్. నువ్వు బెదిరించి లొంగదీసు కోవాలను కుంటున్నావేమో. నా ప్రాణం తీసుకు నేందుకు అంత కష్టం ఏమీకాదు'

'రేఖా'

'నిజం చెప్పాలంటే నాకు నువ్వు శనిలాదాపురించావు. నీమీద నాకు ప్రేమలేదు. నిన్ను స్నేహితురాలివని నమ్మి, ఆ సాయంత్రల నీ యింటికి వచ్చి మోసపోయాను. నీకు అంత ఆనందగా వుంటే వెంటనే వెళ్ళి మీ ఆఫీసులో అందరితో ప్రచారంచేసి చెప్పుకో. రేఖా నేనూ కలిసి బ్రతికిన వాళ్ళమే అని'

'రేఖా ....... నేను ఆలాంటివాని చేసేందుకు నిన్ను బెదిరిస్తున్నానను కోకు

'నాకు పెళ్ళి చేసుకోవాలని వున్నా యిన్నాళ్ళు ఎందుకు చేసుకోలేక పోయానో తెలుసా? నియ్యు చేసిన అన్యాయానికి ప్రాయశ్చిత్తం చేసుకుందామని'

రేఖా చిత్రంగా నవ్వింది.

'నిన్ను పెళ్ళిచేసుకుంటాను రేఖా'

'ఛీ బుద్ధిలేని మాటలనకు రావ్. నేనేమీ నా భర్త పెట్టే అగచాట్లకి చావు బ్రతుకుల్లో లేను, నేను సుఖంగా

---

తండ్రి (షేవ్ చేసుకుంటూ): ఒరే రామూ! "షేవ్‌కప్" పట్రారా!

రాము (మెల్లగా తండ్రి దగ్గరకు వచ్చి) : ఉండు నాన్న! నీ స్నేహితుడు మన ఇంటికివస్తే ఆ కప్‌లో అతనికి అమ్మ కాఫీ ఇచ్చింది!!

—ఎ. డి. వి. వేణుగోపాలరాజు

---

వున్నాను. నా పాప అనూరాధనీ మా బాబు రవినీ చూస్తే తెలుస్తుంది. నేనెంత హాయిగా వున్నానో?'

'నువ్వు అబద్ధం ఆడుతున్నావు. నిన్ను శ్రీధర్ బాగా చూడడం లేదని నేను విన్నాను.'

'షటప్, రేఖ కన్నీళ్ళు బుగ్గలమీద జారి పడ్డాయి ఇంక నువ్వు వెళ్ళిపో. యిలా ఛీటికీ మాటికీ నువ్వువస్తే నేను చచ్చిపోవడం ఖాయం,'

రావ్ లేచి నిలబడ్డాడు. వస్తాను,

'వొద్దు మాట వరసకి కూడా నువ్వు వస్తానని అనద్దు.'

రావు వెళ్ళిపోయాడు.

శ్రీధర్ తనని బాగా చూసుకోవడం లేదని ఎవరు చెప్పివుంటారు? తన కంటే పది పన్నెండేళ్ళు పెద్ద అయినా తనని అపురూపంగానే చూసుకుంటు న్నాడు. తనే అతనికి చేసిన అన్యాయానికి క్షణక్షణం నవ్వుతూ బ్రతుకు తున్నట్లు నటిస్తూ చచ్చిపోతోంది.

రావు కను మరుగైపోయాడు,

రావు కళ్ళల్లో నిష్కల్మషమైన ప్రేమని రేఖ అర్థంచేసుకో గలినా అతని ఆలో చించ లేని శక్తికి జాలిపడింది,

శ్రీధర్ భోజనం చేస్తున్నాడు.

'అరే అప్పుడే మజ్జిగ పోసుకుంటు న్నారేం?' రేఖ ఖంగారుగా అడిగింది,

శ్రీధర్ చేయి కడిగేసుకున్నాడు.

'అదేమిటండీ భోజనం చేయకుం డానే చేయి కడిగేసుకున్నారు.'

శ్రీధర్ నెమ్మదిగా అన్నాడు, మా ఆఫీసలో జె యి మధ్యాహ్నం ఆఫీసుకి వచ్చాడు. పొద్దున్నంతా బానేగా వున్నాడు. నవ్వుతూ నవ్విస్తు చలాకీగా వుండే అతను సాయంత్రం యింటికి వెళ్ళి స్లీపింగ్ పిల్సమింగేశాడట.

రేఖ నిశ్చేష్టురాలై వింటోంది.

'అతను ఎవర్నో ప్రేమించాడట. కానీ ఆపిల్ల కేమైందో ఏమో అతన్ని చావమన్నదట.'

'ఈ సంగతి ఆఫీసులో అనుకుంటు న్నారు. నేను వివరాలు కనుక్కోలేదు. పాపం మంచిమనిషి. చచ్చిపొమ్మనెం దుకు ఆపిల్లకి అధికారం ఎవరిచ్చారో.'

రేఖకి ఒక్కమాట వినిపించడం లేదు. అతను యింకా చెప్పుకు పోతు న్నాడు. నేనైతే షూట్ చేసేవాడిని'

'ఎవర్ని' రేఖ తెప్పరిల్లింది.

'ఆ పిల్లని.'

రేఖ కళ్ళల్లో నీళ్ళు తిరుగు తున్నాయి. అతను తన ధోరణిలో చెప్పు పోతున్నాడు. రేఖ వినిపించుకునే స్థితిలోలేదు.